క్లుప్తంగా

ఆలయానికి స్థలం కేటాయించాలి

ఆదిలాబాద్‌రూరల్: మేదరుల ఇష్ట దైవమైన కేతేశ్వర స్వామి ఆలయం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని మేదరులు శనివారం మండలంలోని వాన్‌వాట్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తూర్పుబాయి, ఉప సర్పంచ్ కేమ నందులను కోరారు. స్పందించిన వారు త్వరలో పరిశీలించి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేదరి కులస్తులు అశోక్, జితేందర్, నర్సయ్య, నరహరి, ఏముల లక్ష్మి, ఎనుగందుల పార్వతి, రజిత, కనికరపు దేవిబాయి, ఎనుగందుల స్వరూప పాల్గొన్నారు.

నేడు హాకీ స్టిక్స్ పంపిణీ

ఆదిలాబాద్: హాకీ ఇండియా పోర్టల్‌లో నమోదు చేసుకున్న హాకీ క్రీడాకారులకు జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆదివారం హాకీ స్టిక్స్ పంపిణీ చేయనున్నట్లు హాకీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాలూరి గోవర్ధన్ రెడ్డి, పార్థసారధిలు ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న క్రీడాకారులు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

పనులు పూర్తి చేయాలి



పనులు పరిశీలిస్తున్న ప్రేమేందర్

కైలాస్‌నగర్: రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ సూచించారు. శనివారం స్థానిక రైల్వేస్టేషన్ పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి సూచనలు చేశారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం, వివిధ అభివృద్ధిపై ఆరా తీశారు. గడువులోగా పూర్తి చేసి ప్రయాణికులకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

బోథ్: మండలంలోని నేరెడుపల్లె గ్రామంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ నుంచి రూ. 50 లక్షలు నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు శనివారం నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది పంద్రం శంకర్, ఆత్రం జంగుబాపు, మడావి ప్రభు, ఆత్రం సుంగన్న, మడావి చైనాభన్, భీంరావ్, దొంగరి రమేష్, రాము, ధర్మన్న పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించాలి

ఎదులాపురం: ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని వాయిస్ ఆఫ్ తెలంగాణ సంపాదకులు నర్సింహారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో శనివారం టీఎస్ యూటీఎఫ్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వార్థం, సంకుచిత భావనలను రూపుమాపాలంటే విద్యార్థులకు సామాజిక స్పృహ బోధించాలన్నారు. మధ్యాహ్నం సెషన్‌లో నిర్మాణం అంశంపై రాష్ట్ర కార్యదర్శి వెంకట్ తరగతులు బోధించారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు స్వామి, అశోక్, జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, విలాస్, శివన్న, కుమ్ర శ్రీనివాస్, శ్యాంసుందర్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

తలమడుగు: రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందిస్తుందని, అర్హులైన ప్రతిఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మేక రవికాంత్ యాదవ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం గడువును పెంచాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకన్న, తలమడుగు గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆసం రవీందర్, గాజుల సాంబశివ్, మాదురి రమాకాంత్, ప్రవీణ్, యాదగిరి, వినోద్,శ శ్రీకాంత్, ఉషన్న, నరేశ్, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శుద్ధజల పరికరం అందజేత

బోథ్: సీఎస్ఆర్ పథకంలో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు బోథ్ జూనియర్ సివిల్ కోర్టుకు శుద్ధజల పరికరాన్ని శనివారం అందజేశారు. కోర్టుకు వచ్చే కక్షిదారులకు మినరల్ వాటర్ అందుబాటులో ఉంటుందని, శుద్ధజల పరికరాన్ని అందించిన స్టేట్ బ్యాంక్ వారికి జడ్జి బి. హుస్సేన్ ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రవి కుమార్, గితేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావ్ దేశ్‌పాండే, సెక్రటరీ పంద్రం శంకర్, సుధీర్, నరేశ్ పాల్గొన్నారు.



అంజీలో విత్తనాలు వేస్తున్న రైతులు



విత్తన దుకాణం వద్ద రైతుల సందడి

వ్యవసాయ పనులు షురూ



ఇంద్రవెల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం తొలికరి చినుకు పలకరించడంతో రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఏ గ్రామంలో చూసినా.. రైతులు చేలలో పనులు చేస్తూ.. దర్శనమిచ్చారు. పత్తి విత్తనాలు వేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని విత్తన దుకాణాల వద్ద రైతుల సందడి నెలకొంది.

- ఇంద్రవెల్లి

చినుకు పడితే చిత్తడే..



ఇంద్రవెల్లి: అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు శాపంగా మారుతోంది. చినుకు పడితే చాలు రోడ్లపై, గుంతల్లో నీరు నిలిచి చిత్తడిగా మారుతున్నాయి. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో అంతర్గాత రోడ్లు బురదమయంగా దర్శనమిస్తున్నాయి. అధికారులు పారిశుధ్య పనులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

‘కాంగ్రెస్‌ను ఆదరిస్తున్న ప్రజలు’

ఆదిలాబాద్‌రూరల్: కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి చిల్కూరి రామచంద్రారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, ఏఐసీసీ సభ్యురాలు గంద్రత్ సుజాతలు అన్నారు. శనివారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని రామాయిలో ఇంటింటికీ తిరుగుతూ వరంగల్ రైతుడిక్లరేషన్, యుత్‌డిక్లరేషన్ కరపత్రాలు పంపిణీ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాల గురించి వివరించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చినా బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. అధికారంలోకి రాగానే ఏక కాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, పెట్టుబడి సాయం కింద రూ. 15వేలు, రైతుబీమా, రూ. 500 వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ వ్యవసాయ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేశ్, రామాయి మాజీ సర్పంచ్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

నిస్వార్థ సేవకు నిదర్శనం హోంగార్డులు

- ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

ఆదిలాబాద్‌టౌన్: హోంగార్డులు నిస్వార్థ సేవ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తున్నారని జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్ సమావేశ మందిరంలో హోంగార్డు కె. విఠల్ పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ.. 38 సంవత్సరాల పాటు హోంగార్డుగా విధులు నిర్వర్తించారని, హోంగార్డులు పెన్షన్ ఆధారిత పథకంలో చేరాలని సూచించారు. పదవి విరమణ పొందిన తర్వాత ప్రభుత్వం నుంచి ఎటువంటి పెన్షన్ లభించదన్నారు. ఉద్యోగం చేస్తున్న సమయంలో ప్రైవేటు రంగంలో పెన్షన్ పథకాల్లో చేరాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీనివాస్‌రావు, సమయ్‌జాన్‌రావు, డీఎస్పీలు ఉమేందర్, పోతారాం శ్రీనివాస్, ఉమా మహేశ్వర్‌రావు పాల్గొన్నారు.



విఠల్‌కు జ్ఞాపిక అందజేస్తున్న ఎస్పీ

భారత రాజ్యాంగాన్ని అందజేయాలి

బోథ్: భారత రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరికీ అందజేయాలని ధర్మ సమాజ్ పార్టీ ప్రచార కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. ప్రజల రాజ్యాంగాన్ని అందించాలని గత 40 రోజులుగా ప్రతీ మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రంలో తహసీల్దార్, కలెక్టర్‌కు వినతిపత్రాలు అందించామన్నారు. అయినా ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రావడం లేదని మండిపడ్డారు. ఈనెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో గణేశ్, రమేష్, రఘు, నరేశ్ పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి

నేరడిగొండ: భారత రాజ్యాంగాన్ని బోధించాలి.. రాజ్యాంగాన్ని అందరికీ పంచాలనే నినాదంతో ఈనెల 12న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు కోరారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడారు. విద్యా సంస్థల్లో భారత రాజ్యాంగాన్ని బోధించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు సుద్దాల లక్ష్మణ్, గంగయ్య, శ్రీకాంత్, శంకర్, రౌట్ల కార్తీక్, అంజయ్య, నరేశ్, తెడ్డు శ్రీకాంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం

బోథ్: బోథ్ జూనియర్ సివిల్ కోర్టులో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో 475 కేసులు పరిష్కారం అయినట్లు జడ్జి హుస్సేన్ తెలిపారు. రాజీ పడడం ద్వారా 40, ఎస్టీసీ కేసులు 352, ఎక్సైజ్ కేసులు 3, క్రైమ్ కేసులు 80 పరిష్కారమయ్యాయన్నారు. ఎస్బీఐ, బోథ్ 20 కేసుల్లో రూ. 10 లక్షలు, ఇచ్చోడ 20 కేసుల్లో రూ. 13 లక్షలు, ఇచ్చోడ ఎస్బీఐలో ఒక కేసుకు రూ. 2,30,000, ఎస్బీఐ నేరడిగొండలో 5 కేసులకు రూ.3,03,000లు రికవరీ అయినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బెంచ్ సభ్యులు. ధమ్మపాల్, పంద్రం శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వామన్‌రావ్ దేశ్‌పాండే, ఏజీపీ విక్రమ్, సుభాష్, అంగద్ కేంద్రే, అధికారులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని స్థానిక సివిల్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ దుర్గారాణి అన్నారు. లోక ఆదాలత్‌లో బ్యాంకు కేసులు 30, ఎస్‌టీసీ కేసులు 136, 17 కేసులు రాజీచేయడం జరిగిందన్నారు. అనంతరం పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాపురెడ్డి, జమీర్‌ఖాన్, జగన్, గిరి, జైవంత్‌రావు, రాజు, సీఐ సైదారావు, ఎస్సై సుమన్ పాల్గొన్నారు.



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న జడ్జి హుస్సేన్

కబ్జాకు గురవుతున్న రోడ్లు

- రెచ్చిపోతున్న చోటామోట నాయకులు
- పట్టించుకోని అధికారులు

ఇచ్చోడ: ఇచ్చోడ మెజార్ గ్రామపంచాయతీ పరిధిలో కొంత మంది నాయకులు రోడ్లను కబ్జా చేస్తున్నారు. టీచర్స్‌కాలనీలో అధికార పార్టీకి చెందిన నాయకుడు రోడ్డునే కబ్జా చేశాడు. గతంలో ఇదే స్థలంలో రేకులతో తాత్కాలిక నిర్మాణం చేపట్టగా.. గత కొన్ని నెలల కిందట పంచాయతీ వారు తొలగించారు. మళ్లీ అదే స్థలంలో టేల ఏర్పాటు చేసి స్థలం అక్రమించాడు. అంతేకాకుండా షెడ్డు వెనకల శాశ్వత నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. సుభాష్‌నగర్‌లో పశువుల ఆస్పత్రి వెనకల భాగంలో ఒక మత ప్రచారకుడు ఏకంగా రోడ్డునే కబ్జా చేశాడు. రోడ్డుపైనే రేకుల షెడ్డు నిర్మించాడు. ఇంతా జరుగుతున్నా.. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కబ్జాలను తొలగించకపోతే ఆందోళనలకు చేస్తామని స్థానిక ప్రజాసంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.



టీచర్స్‌కాలనీలో రోడ్డుపై ఏర్పాటు చేసిన టేల

మరుగుదొడ్లు నిర్మించాలి

బోథ్: మండలంలోని సొనాల గ్రామంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించాలని కోరుతూ అరుణోదయ యూత్ సభ్యులు శనివారం పంచాయతీ కార్యదర్శి స్వామికి వినతిపత్రం అందజేశారు. ప్రయాణికులు మూత్రశాలలు లేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కత్తి గంగాధర్, సామాజిక మంగళపెల్లి రాజశేఖర్, గౌర్రెసాయి అశోక్, కార్తీక్, రవితేజ పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: మండలంలోని వడూర్ గ్రామానికి చెందిన వాహిద్ ఇటీవల గుండె పోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ గొడం నగేశ్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట గాదె శంకర్, షేక్ ఫయ్యాజ్, భీంరావు ఉన్నారు.

రక్తదానం

ఎదులాపురం: పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండారి అనే వ్యక్తికి ఓ నెగెటివ్ రక్తం అవసరం ఉండగా.. విషయం తెలుసుకున్న సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు సిరాజ్ స్పందించారు. ఫౌండేషన్ సభ్యుడు షేక్ షాకీర్‌తో బ్లడ్ బ్యాంకుకు చేరుకొని రక్తదానం చేయించారు.

చెట్లపొదలను తొలగించాలి

బోథ్: మండల కేంద్రంలోని రిలయన్స్ టవర్ దగ్గర పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో పాములు వస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. శనివారం చెట్లపొదల నుంచి పాము బయటికి రావడంతో భయాందోళనకు గురయ్యారు. అయితే ప్రతిరోజు పాములు వస్తున్నాయని, వాటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

దివ్యాంగుల సంబురాలు

కైలాస్‌నగర్: దివ్యాంగుల పింఛన్ మరో వెయ్యి రూపాయలు పెంచుతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట సంబురాలు జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షుడు ఎండి. ఇమ్రాన్, అంజాద్, నవనీత్ కుమార్, రిత్విక్, ఖలీల్, ఫైసల్ పాల్గొన్నారు.

మహిళలకు ప్రాధాన్యతనివ్వాలి

బోథ్: మహిళలకు రాజకీయాల్లో ప్రాధాన్యతనివ్వాలని అప్పిల్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అన్నారు. శనివారం నల్గొండ జిల్లాలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానించారు. బోథ్ నియోజకవర్గంపై పలు అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఆమె వెంట సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ కర్ణ, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రవీందర్, శ్రీకాంత్, శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన దినోత్సవం

సిరికొండ: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలో సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. తహసీల్దార్ ఎస్తెర్ వర్ణ మాట్లాడుతూ.. అందరికి సంక్షేమ ఫలాలు అందాలని నూతన మండడలం ఏర్పడి ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువైందన్నారు. అధికారులు ఉత్సహంగా పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పెందుర్ అమృత్ రావు, ఎంపీడీవో సురేశ్, కో ఆప్షన్ సభ్యులు మాణిక్ రావు, పోన్న సర్పంచ్ చంద్రకళ, పెంటన్న, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



తలమడుగు: మండలంలోని రుయ్యాడి గ్రామంలో ఇళ్లపై 11 కేవీ విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి విద్యుత్ తీగలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: ఏఈ సతీశ్, ఫోన్: 90145 24827

‘దళారులను నమ్మి మోసపోవద్దు’

నార్నూర్: రైతులు పండించిన ప్రతిగింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ కనక మోతుబాయి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రానికి జొన్నలు తీసుకువస్తే రైతులు నష్టపోకుండా చూడాలన్నారు. వ్యాపారస్తులు బినామి పేరుతో జొన్నలు అమ్ముతారని అలాంటి వారిపై నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. క్వింటాల్ జొన్నకు రూ. 2970 చెల్లిస్తోందన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పాలక మండలి డైరెక్టర్ మాడవి మాన్కు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావు, పీఏసీఎస్ చైర్మన్ అడే సురేశ్, బానోత్ గజానంద్‌నాయక్, ఉర్వేత రూప్‌దేవ్, సావీందర్, అబేదాఖానమ్, పీఏసీఎస్ డైరెక్టర్ కాంబ్లే ఉదయ్ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఇచ్చోడ: కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో లబ్ధి పొందని కుటుంబం లేదని ముఖరా(కె)సర్పంచ్ గాడ్గే మీనాక్షి అన్నారు. దివ్యాంగులకు రూ. వెయ్యి పెన్షన్ పెంచినందుకు శనివారం పంచాయతీ కార్యాలయం ఎదుట కేసీఆర్ చిత్రపటానికి గ్రామస్తులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గాడ్గే సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

తాంసి: దివ్యాంగులకు పింఛన్ పెంపు ప్రకటించడంతో మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బస్టాండ్ వద్ద సర్పంచ్ కృష్ణతో కలిసి శనివారం సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో దివ్యాంగులు గంగారం, గంగు, దత్తు, లచ్చుబాయి పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

జైనథ్: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ఏఎంసీ మాజీ చైర్మన్ ముక్కెర ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని మాండగాడలో దివ్యాంగులు, గ్రామస్తులతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పెన్షన్ రూ. 4116కు పెంచనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మామిడి మల్లారెడ్డి, మహేందర్ రావ్, రవీందర్, నవీన్‌రెడ్డి, వినోద్, సురేశ్, ఆశన్న, రమేశ్‌రావు పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న సర్పంచ్ మీనాక్షి, గ్రామస్తులు

ఆర్థిక చేయూతనందించాలి

ఆదిలాబాద్‌రూరల్: మున్నూరుకాపు కులస్తులకు సైతం ప్రభుత్వం రూ. లక్ష ఆర్థిక సాయం అందించాలని తాలూకా మున్నూరుకాపు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విఠల్, కలాల శ్రీనివాస్‌లు కోరారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి మున్నూరు కాపు కులస్తులకు ఇప్పటికీ ఎలాంటి రుణ సాయం అందలేదన్నారు. ప్రభుత్వం తమకు 2 ఆవులు, రెండు ఎద్దులు, ఎడ్లబండి, వ్యవసాయం సాగు కోసం పనిముట్లు అందించాలన్నారు. సమావేశంలో నాయకులు రాసం రాజు, దొంతుల మధు, ఆవుల శరత్, బొల్లు ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: బీసీలకు రూ. లక్ష ఆర్థిక సాయం చేస్తున్న ప్రభుత్వం మున్నూరుకాపులకు కూడా సహాయాన్ని అందించాలని మున్నూర్‌కాపు డెవలప్‌మెంట్ ఫోరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లకొండ పోతన్న కోరారు. బీసీలో 15 కులాలకు మాత్రమే ఇచ్చి, మిగిలిన కులాలకు ఇవ్వకపోవడం సరికాదన్నారు. మున్నూరుకాపులు కూడా ఆర్థికంగా వెనకబడి ఉన్నారని, వెంటనే రూ.లక్ష ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న నాయకులు

సభ విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: కొత్తగూడెంలో ఆదివారం నిర్వహించే ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకురాలు నళిని రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మావల మండల కేంద్రంలో సభ పోస్టర్ ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ అవినీతి పాలనపై పోరాటం చేయడానికి లక్షలాది ప్రజలతో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్యాస్, పెట్రోల్ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. రాష్ట్రంలోని కేసీఆర్ ప్రభుత్వం రూ. లక్ష రుణమాఫీతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చి, ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. సీపీఐ సీనియర్ నాయకులు షేక్ పాషా. సుభాష్, ఆర్టీసీ యూనియన్ జిల్లా నాయకులు ఆనందం, కిషన్, తారాబాయి, కాంతాబాయి పాల్గొన్నారు.

గర్భిణులకు పండ్లు పంపిణీ

తాంసి: భీంపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు అప్పీలు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పండ్లు పంపిణీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణులకు సంస్థ సభ్యురాలు రాథోడ్ పార్వతిబాయి పండ్లు, డ్రైఫ్రూట్స్ అందజేశారు. పలు ఆరోగ్య సూచనలు చేశారు. వారివెంట వైద్యాధికారి విజయసారథి, శంశోద్దీన్, రవీందర్ రాథోడ్, ప్రేంసింగ్ పాల్గొన్నారు.